


# ఒక పెద్ద సమస్య

హర్మిందర్ ఓహరీ



Original Story (*English*) Kato Clever and the Big Trouble by Herminder Ohri
© Rajiv Gandhi Foundation-Pratham Books, 2004

First Telugu Edition: 2010

Illustrations: Herminder Ohri
Design: Moonis Ijlal
Telugu Translation: Radha Vishwanath

ISBN: 81-8263-674-4


Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th "C" Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi,
Bangalore 560 043
✆ +91 80 2542092555 / 42052574

Regional Office:
New Delhi ✆ +91 11 41042483

Typesetting & Layout by:
Pratham Books, New Delhi

Printed by:
Pentaplus Printers Pvt. Ltd.,
Bangalore

Published by:
Pratham Books
www.pr





Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# ఒక పెద్ద సమస్య

రచన, చిత్రలేఖనము
హర్మిందర్ ఓహరీ



తెలుగు అనువాదం
రాధా విశ్వనాథ్


ఊర్లో ఉన్న ఒక చిన్న తోటలో ఒక పెద్ద రావిచెట్టు ఉంది. ఆ తోటలో అనేక చిన్న చిన్న జంతువులు కలిసిమెలిసి బ్రతుకుతున్నాయి. ఆ చెట్టు మీద ఒక ఉడతల కుటుంబం నివసిస్తోంది.

విక్కీ ఆ కుటుంబంలో ఒక సదస్యుడు. అతడు చాలా ప్రగల్భాలు పలుకుతాడు. ఒకసారి అతని పినతండ్రి కొడుకు, కాటు, వీళ్ళందర్నీ చూడటానికి వచ్చాడు.







ఒక రోజు వాళ్ళంతా నిద్రకు ఉపక్రమిస్తుండగా, ప్రక్కనున్న మైదానంలోంచి ఏవో శబ్దాలు వినిపించాయి.




కాటు, మిగతా ఉడుతలు తొంగి చూసారు. పెద్ద పెద్ద పసుపురంగు యంత్రాలు (మెషీన్) మీద కూర్చుని, పచ్చటి త్రికోణపు టోపీలు ధరించిన కొంతమంది వ్యక్తులు, వీళ్ళుండే చిన్నతోట వైపు వేలుపెట్టి చూపిస్తూ మాట్లాడుకుంటున్నారు. నిజానికి వాళ్ళు, ఆ తోటకి ఎదురుగా ఉండే కొన్ని ఇళ్ళు పడగొట్టి 'కారే పార్కే' అంటే కార్లు నిలబెట్టే చోటు తయారు చెయ్యడానికి వచ్చారు.





ఆ ఇళ్ళల్లో ఉండేవాళ్ళ కోసం వేరే ఇళ్ళు ఏర్పాటు చేసారు. కానీ జంతువులు, పక్షులు, చిన్న ప్రాణులు వీటన్నింటిని గురించి ఎవరు ఆలోచిస్తారు?



ఈ యంత్రాలని మొట్టమొదట చిట్టెలుకలు చూసాయి. హవాసింగ్ ఆ చిట్టెలుకలన్నింటిలోనూ ముసలి ఎలుక. ఆయన గులాబ్ సింగ్‌కి చెప్తే, గులాబ్ సింగ్, మఖ్ఖన్ సింగ్‌కి చెప్పాడు.



విశేషమేమిటంటే వాళ్ళ చిన్నప్పుడు జనం వాళ్ళని హవా, గులాబ్, మఖ్ఖన్ అని పిలిచేవారు.



హవా సింగ్ వెంటనే ఉడుతలకు కబురుచెప్పాడు. ఉడుతలు పిచ్చుకలకి, పిచ్చుకలు ఆకు పురుగులకి, ఆకు పురుగులు సీతాకోకచిలుకలకి, అలా... అలా ఈ కబురు ఆ తోటలోని ప్రాణులందరికీ తెలిసిపోయింది. అంతే! అందరూ అటూ ఇటూ పరుగులు పెడుతున్నారు. కొందరు ఎగురుతున్నారు. పరుగులు, గెంతులు, కేకలు, అరుపులు, నవ్వులు, ఒకటేమిటి, అంతా చాలా గందరగోళంగా ఉంది.



ఏం చెయ్యాలి? ఎక్కడికెళ్ళాలి? అయ్యో! ఇలాంటి సమస్య వచ్చిపడిందేమిటి? "నడవండి, ఆకులన్నింటిని పోగు చేయ్యండి" అంటున్నాయి ఆకు పురుగులు, "మాకు పువ్వులు కావాలి" అంటున్నాయి సీతాకోకచిలుకలు.



ఎలుకలకి వాటి కంతలు గురించి చింత అయితే చిట్టెలుకలకి కూడా కంతలే కావాలి. నిజానికి జంతువులన్నిటికీ తెలిసిన విషయమేమిటంటే, చెట్లు చేమలు, దుబ్బులు, పొదలు, గడ్డి లేకపోతే వారికి జీవితమే లేదని. అవి చక్కటి మెత్తటి భూమ్మీద పుట్టి పెరిగాయి. సిమ్మెంటు చేసిన గట్టి నేలమీద నివశించడం వాటికి సంభవం కాదు. "మనకి ఇవన్నీ ఎక్కడ దొరుకుతాయి? మనం ఎలా జీవించాలి" అంటూ అందరూ ఏడుపు మొదలెట్టారు.





విక్కీ వాళ్ళ కుటుంబం అంతా ఇవన్నీ నిశ్శబ్దంగా వింటున్నారు. విక్కీకి కూడా ఏం తోచలేదు. చిన్న చిన్న ఉడుతలు వాళ్ళ అమ్మల చీరల వెనుక దాగి కూర్చున్నారు.
అప్పుడు కాటు చిన్నగా దగ్గి గొంతు సవరించుకుని, సిగ్గుపడుతూ అన్నాడు "నేను దూరంగా ఉండే అడవిలో ఉంటాను కదా! మనందరం అక్కడికే వెళితే!"
అబాగుంది. ఒక గొప్ప అలజడి రేగింది.
"కానీ ఎలా?"
అప్పుడు కాటు బుర్రగోక్కుంటూ అన్నాడు ఉడుతల "సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్" ఉందిగా! అది ఉడుతల్ని, ఆకుపురుగులని, సీతాకోకచిలుకలని మిగతా పురుగుల్ని తీసుకుని వెళ్తుంది. పక్షులు ఎగిరివెళ్ళగలవు. ఇక ఎలుకలు, చిట్టెలుకలు, పాములు ఈ కుటుంబాలన్నింటినీ భూమి క్రింద నుంచి వెళ్ళే "చిట్టెలుకల ఎక్స్‌ప్రెస్" తీసుకుని వెళ్తుంది.





అందరూ కాటు ఉపాయాన్ని మెచ్చుకున్నారు. హవాసింగ్ పరిగెట్టుకుంటూ చిట్టెలుక ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ మిస్టర్ గింటూ దగ్గరకు వెళ్ళి అడిగాడు. “చిట్టెలుక ఎక్స్‌ప్రెస్ మా చిట్టెలుకల్ని దూరపు అడవికి తీసుకెళ్తుందా?” అని!

ముందు డ్రైవరు కంగారుపడ్డాడు. తరువాత కొంచెం సిగ్గుపడ్డాడు. తరువాత తేరుకుని, నత్తి నత్తిగా “తప్పకుండా” అన్నాడు.


అప్పుడు హవాసింగ్‌కి, తను కూడా కొంచెం పెద్దరికం చూపించాలని అనిపించింది.

అప్పుడు చెప్పడం మొదలెట్టాడు పెద్దగొంతుతో, స్నేహితులారా, ఎవ్వరూ కంగారు పడకండి. మా ముత్తాతగారి అన్నగారి తాతగారున్నారు కదా! ఆయన నాలుగవ పిన్ని తాలూకు పెత్తల్లి కొడుకు యొక్క మూడవ మేనకోడలు, రెండవ మేనల్లుడు దూరంగా ఉండే అడవిలో ఉంటారు. వారు మనకి రక్షణ ఇస్తామని ధైర్యం చెప్పారు...





ఉదయం అవుతూనే ఉడుతల ఎక్స్‌ప్రెస్, చిట్టెలుకల ఎక్స్‌ప్రెస్ చుక్ చుక్ మంటూ బయల్దేరాయి, తమ తమ ప్రయాణికులను ఎక్కించుకుని దూరంగా ఉన్న అడవివైపు, అందులో ఉండే చెట్లు, పువ్వులు, నదులు, తటాకాలు, అందమైన మీ చక్కటి నేలకోసం.



కాటు అనే ఉడుత. వాళ్ళ కుటుంబం తోటలో ఉండేది. కానీ ఒక రోజు కొంతమంది యంత్రాలు తీసుకుని ఆ చెట్టు పడగొట్టడానికి వచ్చారు. ఈ సమస్య నుంచి, కాటు, అతని స్నేహితులు ఎలా తప్పించుకున్నారు? తెలుసుకోవాలంటే చదవండి "ఒక పెద్ద సమస్య" కథ.

ఈ క్రమణికలో ఇతర పుస్తకాలు:

మన అందాల ప్రపంచం • రోన్డూ - ముక్కీ • నౌకా విహారం • చిన్నారి సాలీడు

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం
దర్శించండి www.prathambooks.org

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

PRATHAM BOOKS

అతి తక్కువ ధరలలో అత్యంత విలువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

Age Group: 7-10 years
Oka Pedda Samasya (Telugu)
MRP: Rs. 20.00

ISBN 81-8263-674-4
9788182636743